# ప్రవహించే జీవితవాహిని

హనుమంతు అన్నం నాయుడు

పేకాట జోరుగా సాగుతుంది. అందరం సీరియస్‌గా ఆడుతున్నాం. 'శాస్త్రి! మంచి ముక్క ఒక్కటి వెయ్యవోయ్! 'డిక్ ఆర్ డై'లో వున్నాను' అన్నాను నేను. 'ఓ! దానికేం భాగ్యం! తప్పకుండా వేస్తాను తీసుకో' అంటూ ఆటీన్‌రాణి గిరవాటు వేశాడు శాస్త్రి, నాకు ఖచ్చితంగా పనికిరాదన్న ధీమాతో! ఎందుకంటే ఇంతకుముందు రౌండులో అదే ముక్క కొడితే నేను ఎత్తలేదు. ఇప్పుడు ఆ కార్డుతోనే ఆట అయింది. 'షో' అన్నాను. ఖంగుతిన్నాడు శాస్త్రి! 'ఛస్!' అంటూ పేకను విసిరికొట్టాడు బాబూరావు. పాపం! జోకర్‌తో ఫుల్ కౌంటిచ్చాడు అతను. మిగిలిన వాళ్లంతా మూడు. నాలుగు డ్రాపులు చొప్పున చదివించుకున్నారు.

సత్యం, సూర్యం, బాబూరావు, శాస్త్రి, సింగ్, నేను ఒరిస్సాలోని బరంపురంలో ప్రభుత్వ ఉద్యోగాలు వెలగబెడుతున్నాం, చాలా కాలం నుంచి. అందరమూ ప్రవాసాంధ్రులమే! ఒక్క సింగు తప్పించి! సింగుది బీహారు. మాతో పాటే వుంటూ తెలుగు మాట్లాడడం నేర్చుకున్నాడు. ఇంతకు ముందు హిందీలోనే మాట్లాడేవాడు. 'తప్పో ఒప్పో తెలుగులోనే మాట్లాడవోయ్! అదే వస్తుంది' అన్న బాబూరావు సలహాపై తెలుగులోనే మాట్లాడుతుంటాడు. మరీ పెద్ద డైలాగులైతే తెలుగు హింది ఇంగ్లీష్ భాషలను మిక్స్ చేసి మాట్లాడుతుంటాడు. సింగ్ భార్యాపిల్లలు ఎప్పుడూ బీహారులోనే వుంటారు. ఎప్పుడో ఒకసారి బరంపురం వచ్చి వారం పదిరోజులు వుండి వెళ్ళిపోతుంటారు. కాబట్టి నిత్య బ్రహ్మచారి సింగు ఇల్లు మాకు పేకాటకు ఆలవాలమైంది. ప్రతీ ఆదివారం సింగు ఇంట్లో మేమందరం సమావేశమవుతాం. ఆదివారం వస్తుందంటే మా అందరికి అదోరకం అనిర్వచనీయమైన ఆనందం! రకరకాల ఉబలాటం! గత ఆదివారం పోగొట్టుకున్న డబ్బును ఈ వారమైనా రికవరీ చెయ్యాలని కొందరి తపన అయితే, మందు తెప్పించుకొని మజా చెయ్యాలని మరికొందరి ఆశ! మాకు కావలసిన సదుపాయాలన్నీ సింగే అమర్చుతుంటాడు. పేకలు, మందు, సోడాలు, గ్లాసులు దగ్గరినుంచి చికెన్‌ఫ్రై వరకూ అన్నీ తనే చూసుకుంటాడు. మొత్తం ఖర్చు అంతా తనేపెట్టి ఎవరు ఆట గెలిస్తే వారి దగ్గర ఆటకు పది రూపాయలు చొప్పున వసూలు చేస్తుంటాడు. ఆరోజు గెలిచినవాడికి మహానందం! పుణ్యం పురుషార్థం రెండూ దక్కుతాయి. పోయిన వాడికి పోతే పోయింది హాయిగా మందు చికెన్‌ఫ్రైలు తిన్నామన్న ఆత్మసంతృప్తి మిగులుతుంది.

అయితే ఇక్కడ చిన్న లిటిగేషను లేవదీశాడు శాస్త్రి! మా ఆరుగులో నేను, శాస్త్రి మందు ముట్టుకోం! కాని నేను మాత్రం చికెన్‌ఫ్రై లాగించేస్తాను. శాస్త్రి అదీ ముట్టుకోడు. కాబట్టి 'నాకేమిటి లాభం? ఆట గెలిస్తే నేనెందుకు పది రూపాయలివ్వాలి?' అని పేచీ పెట్టాడు. ఇలాంటి సమస్యలు పరిష్కరించడంలో మహా దిట్ట సింగ్!

'శాస్త్రీ! మాది మాట వింటావా? హమ్ సబ్ ఏక్ హై! ఎవరికి వచ్చినా పోయినా మన డబ్బు మన దగ్గరే వుంటుంది. నీ గురించి విజిటబుల్ ఫులావ్ తెప్పించానుగా! పోని ఎక్స్‌ట్రా రెండు కూల్ డ్రింక్స్ తెప్పిస్తాను సరేనా?' అన్నాడు. అందుకు శాస్త్రి సమ్మతించాడు.

మా ఆరుగురిలో సత్యం లౌక్యం తెలిసినవాడు. గుంబనంగా వుంటాడు. ఎప్పుడు పేకాట ఆడినా ఆయన ప్లస్‌లోనే వుంటాడు. ఆటపడితే ఆడతాడు. పడకపోతే హాయిగా డ్రాప్ చేసి పక్కవాడి ఆట కామ్‌గా చూస్తుంటాడు. సూర్యం మాత్రం అలా కాదు. ఆట పడినా, పడకపోయినా ప్రతీ ఆట ఆడుతుంటాడు. కాలం ఖర్మం కలిసొస్తే గెలుస్తుంటాడు, పోవడమే ఎక్కువ! ఇతనిలో ఒక దురలవాటు వుంది. తను కార్డుషోలో వున్నాడంటే మహా బాధపడిపోయి ప్రతిసారి పక్కవాణ్ణి అడుగుతుంటాడు 'అయిందా?'అని. 'అయితే చూపించనా?' అంటాడు బాబూరావు. ఒకవేళ పక్కవాడు షో చేసినా నిల్ కౌంటిస్తాడు. సింగు ఎక్కువగా డ్రాపులే చేస్తాడు. డ్రాప్ చేసి మాకందరికి కావలసిన సదుపాయాలు చూస్తుంటాడు.

ఆవేళ ఆట చాలించి అందరం భోజనానికి



కూర్చున్నాం. భోజనం మధ్యలో సింగ్ అన్నాడు. 'మాది పిల్లులు వచ్చే నెలలో ఇక్కడకు వస్తారు. నిన్ననే లెటర్ వచ్చింది'. 'పిల్లులేంట్రా! నా బొంద! పిల్లలు' సవరించాడు శాస్త్రి. అందరం హాయిగా నవ్వుకున్నాం. 'అయితే వారం పదిరోజులు మనకు అస్త్రసన్యాసమన్నమాట!" అన్నాడు బాబూరావు. 'వారం పదిరోజులకే అలా బాధపడిపోతే రేపు సింగు రిటైరయి వెళ్ళిపోతే మనకు ఎలా ఊసుపోతుంది' అన్నాను నేను. సింగు రిటైరవడానికి ఇంకా పట్టుమని సంవత్సరం కూడా లేదు. 'నేను రిటైరయి వెళ్ళిపోయినా, నా మనసంతా మీ చుట్టే తిరుగుతు, మీ మధ్యనే వుంటుంది' దీనంగా అన్నాడు సింగ్! నోట్లో ముద్ద పెడుతూ పాలమారాను నేను. తలమీద కొట్టి దూరంగా వున్న నీళ్ళ గ్లాసందిచ్చాడు శాస్త్రి.

మేమంతా బాధ్యతలు సగం వరకు వదిలించుకొని మరికొంత కాలానికి విడిచిపెట్టి ఆశతో రేపటి కోసం ఎదురుచూస్తున్న సగటు ఉద్యోగులం! మా అందరికి అయిదారేళ్ళ కంటే ఎక్కువ సర్వీసు

లేదు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒక దగ్గర సహజీవనం చేస్తూ, అన్నదమ్ముల కంటే మిన్నగా కలసి మెలసి బ్రతుకుతున్న ఆశాజీవులం! నిజానికి రక్తం పంచుకుపుట్టిన వారంతా దూరంగా బ్రతుకు తెరువులు చూసుకుంటూ, అంటీ ముట్టనట్టు అప్పుడప్పుడు కలిసే నేటి సమాజ సహజపరమైన సంబంధాల కంటే ఈ స్నేహమే కడవరకు నెమరువేతకు వస్తుంది.

కాలం కదలికలో నెలలు రోజుల్లాగ గడిచి పోయాయి. సింగు రిటైరయిపోయాడు. ఆరోజు సామానంతా ప్యాక్ చేసి బీరువాలు లాంటి పెద్ద పెద్ద వస్తువులు పార్శిల్లో బుక్‌చేసి చిన్నవన్నీ తనతో కూడ పట్టుకెళ్ళాడు. మేమంతా సెండాఫ్‌కు స్టేషన్‌కు వెళ్ళాము. ట్రైను కదిలి వెళ్ళిపోతుంటే చెయ్యి వూపుతూ కనుకొలకల్లోంచి వస్తున్న కన్నీటిని ఇంచుమించు మేమందరం ఆపుకోలేకపోయాము. భారంగా అదో వెలితి ఫీలవుతూ ఇంటి ముఖం పట్టాము.



ప్రారంభం నుంచీ ఆంధ్రజ్యోతితో అనుబంధం వున్న శ్రీ అన్నం నాయుడు ప్రస్తుతం ప్రవాసాంధ్రులు. ఇరవైఏళ్ళ తర్వాత మళ్ళీ ఆంధ్రజ్యోతి కోసం కథ రాసారు.

మాలో సింగు ఒక భాగమై పోవడం వల్ల సింగులేని లోటు కొట్టవచ్చినట్టుగా కనిపిస్తుంది. మునుపటిలా ఆ సరదాలు లేవు! ఆ పార్టీలు లేవు! ఎందరో వస్తుంటారు! ఎందరో పోతుంటారు! గాని ఇలా మాలో ఒకరిగా కలిసిపోయిన సింగు మాతో లేడన్నది మేం అంత వేగంగా జీర్ణించుకోలేకపోయము. వెళ్ళిన వెంటనే లెటరు వేశాడు. పేరు పేరునా మా అందరితో తనకున్న అనుబంధాన్ని వివరించి రాశాడు. ఆ తరువాత నెలకోసారి ఉత్తరం రాస్తుండేవాడు. రాను రాను ఆ ఉత్తరాలు కూడా రావడం మానేశాయి. మేమూ మరిచిపోయాము.

ఒకరోజు ఉదయం బాబూరావు ఆఫీసుకొస్తూ పిడుగులాంటి వార్త చెవిలో వేశాడు. సింగు పోయాడట! అశనిపాతం లాంటి ఈ వార్తను మేం నమ్మలేకపోయాం! అంతేకాదు దారుణంగా చంపబడ్డాడట! నిజం జీర్ణించుకోవడానికి చాలా కాలం పట్టింది మా అందరికి. ఆస్తి పంపకాలలో దాయాదుల మధ్య చెలరేగిన వివాదాలు హత్యలతో అంతమవడం అక్కడ సర్వసాధారణమట.

* * * * *

నిశ్శబ్ద నిశీధిని చీల్చుకుంటూ నీలాచల్ ఎక్స్‌ప్రెస్ ముందుకు దూసుకుపోతుంది. నాకు ప్రయాణంలో అంతగా నిద్రపట్టదు. లేచి టైము చూశాను. తెల్లవారి నాలుగున్నరవుతుంది. శీతాకాలం చీకటి ఇంకా చిక్కగానే వుంది. ఏదో స్టేషనులో బండి ఆగింది. కిటికీ దగ్గరకు వెళ్ళి తొంగిచూశాను. 'మొఘల్ సరాయ్' బోర్డు కనిపించింది. అంటే రావు. 'నిజమే! కాని ఈ ఆలోచన రిజర్వేషను చేసేముందు నాకు రాలేదు. ఈ రాత్రికే నీలాచల్‌లో మన తిరుగు ప్రయాణం! ఎలా కుదురుతుంది?' అన్నాను నేను. చేసేది లేక అందరం ఆ రాత్రికి గయ స్టేషను చేరుకున్నాము. స్టేషనులో ఖాళీగా వున్న ఒక బెంచి మీద అందరం కూర్చున్నాం. 'నేను వెళ్ళి నిలాచల్ ఎంతకు వస్తుందో కనుక్కొని వస్తాను' అని లేచి వెళ్ళాడు సత్యం. ఇంతలో టిక్కెట్టు కలక్టరు మా దగ్గరకు వచ్చి టిక్కెట్లు చూపమన్నాడు హిందీలో! నేను చేతిలోవున్న చిన్న బేగ్ నుంచి టిక్కెట్లు తీసి చూపించాను. సన్నగా పొడవుగా, నూనూగు మీసాలతో చూడచక్కగా వున్నాడు ఆ టిక్కెట్టు కలెక్టర్.

'మన సింగు పోలికలు ఈ అబ్బాయిలో కనిపిస్తున్నాయి కదూ!?' అన్నాడు సూర్యం. 'నాకూ అలానే అనిపిస్తుంది' అన్నాడు బాబూరావు.

'ఆప్ లోగ్ బెరహంపూర్ సే ఆయా హై క్యా?' అడిగాడు ఆ అబ్బాయి. అవునని చెప్పాము. శాస్త్రి

"త్రివేణీ సంగమంలో సరస్వతి నది మన కంటికి కనిపించదు. దానినే అంతర్వాహిని అంటారు."

అతన్ని పట్టుకొని అన్ని వివరాలు తెలుసుకుని అరిచినంత పనిచేసి 'ఈ అబ్బాయి నిజంగా మన సింగు కొడుకే!' అన్నాడు శాస్త్రి! ఈలోగా సత్యం వచ్చాడు. అందరం ఆనందాశ్చర్యాలలో మునిగితేలాం!

తను అయిదేళ్ల వయస్సులో వున్నప్పుడు బరంపురం వచ్చానని, తరువాత మరి వెళ్లలేదని, నాన్నగారు మీ అందరి గురించి చెప్పేవారని హిందీలో చెప్పాడు. ఈ మధ్యనే సర్వీస్ కమీషన్ పాసై ఈ ఉద్యోగంలో చేరానని చెప్పాడు. తండ్రిపోయాక తల్లిని తమ్ముణ్ణి తీసుకొని ఇక్కడికి వచ్చానని, రైల్వే క్వార్టరు కూడ ఇచ్చారని చెప్పాడు.

మేమందరం తదేకంగా సింగును ఆ అబ్బాయిలో చూసుకుంటూ అచేతనంగా వుండిపోయాం! 'దగ్గరలోనే మా క్వార్టరు. పదండి ఇంటికి వెళదాము అని పిలిచాడు.

వారణాశికి దగ్గరగా వచ్చేశామన్నామట!

మేమందరం నాలుగైదు మాసాల వ్యత్యాసంలో పదవీ విరమణ చేశాము. సత్యం విశాఖపట్నంలోను, సూర్యం తాడేపల్లిగూడెంలోను బాబురావు, శాస్త్రి పలాసలోను, నేను బరంపురంలోను స్థిరపడ్డాము. అప్పటప్పుడు ఉత్తరాలు తప్పించి ఒకరుకొకరం చూసుకొనే వీలుపడలేదు. బరువు బాధ్యతలు మనిషినెత్తికెక్కి సవారి చేస్తుంటే బానిసలా ఆ భారాన్ని మోయలేక మోస్తూ అలసిపోతున్న తరుణంలో నా మస్తిష్కంలో తళుక్కున మెరిసిన మెరుపులాంటి ఆలోచనే మా ఈ కాశీయాత్ర!

మా అందరికి రానుపోను నేనే బరంపురంలో రిజర్వేషను చేయించాను. మళ్లీ ఇన్నాళ్లకు మా అయిదుగురుము కలిసి మనసారా నవ్వుకుంటూ గత స్మృతులను నెమరువేసుకున్నాము. వారణాశిలో దిగి కాశీ విశ్వేశ్వరుని దర్శించి అక్కడినుండి అలహాబాదు వెళ్ళాము. త్రివేణి సంగమంలో స్నానం చేసి మరునాడు గయ చేరుకున్నాము. గయలో పితృదేవతలకు పిండప్రధానం చేశాము. శాస్త్రి ప్రతిపాదించగా మేమందరం తలా ఒక పిండం సింగు పేరు మీద నీళ్లు వదిలాము. సింగు వాళ్ళ ఊరు గయకు దగ్గరలోనే వుందనేవాడు. పాపం! సింగు భార్య పిల్లలు ఎలా వున్నారో! పిల్లలు ఏం చేస్తున్నారో! ఆ ఆలోచన రాగానే నా మనసు ద్రవించింది.

'మన దగ్గర సింగ్ అడ్రసు వుందిగా. దాని ప్రకారం వాకబు చేసి వెళదాము' అన్నాడు బాబూ

మేము ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నాము. 'ట్రైనుకు టైం అయిపోతుంది. పైగా రిజర్వేషను కూడ చేయించుకున్నాము' ఇబ్బందిగా అన్నాను నేను. 'దానికేం బాధపడకండి! ఈవేళ కేన్సిల్ చేయించి రేపు నీలాచల్‌లో మీకు రిజర్వేషను చేయించి నేను పంపిస్తాను. పితాజి బ్రతికి వుంటే ఇక్కడికి వచ్చి ఇంటికి రాకుండా ఇలా వెళ్ళిపోయేవారా?' నిష్ఠూరంగా అన్నాడు.

త్రివేణి సంగమంలో సరస్వతి నది మన కంటికి కనిపించదు. అంతర్వాహిని అంటారు. కాలచక్రభ్రమణంలో ఈ జీవితవాహిని ఇలా అంతర్వాహినిలా ప్రవహిస్తూనే వుంటుంది. మౌనంగా 'చోటా సింగ్'ను అనుసరిస్తూ ముందుకు సాగాము.

"జీవితాల్లో ఎన్నో రకాలు. అసలు ఒక్కొక్కరి జీవితంలో ఎన్ని దశలు? ఆ దశలన్నీ గడిచిపోయాక 'ఇవ్వన్నీ మనమే అనుభవించామా' అన్న భ్రాంతి కలుగుతుంది"

—కొమ్మూరి వేణుగోపాలరావు

(12.5.67 ఆంధ్రజ్యోతి సంచికలో 'రెండు అనుభవాలు' కథలోనుంచి)